క్లుప్తంగా

శ్రీగోదాదేవి-రంగనాథుల కల్యాణం



కల్యాణంలో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

కోరుట్లటౌన్: పట్టణంలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీగోదాదేవి-రంగనాథుల కల్యాణోత్సవం గురువారం కనులపండువగా జరిగింది. ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు దంపతులు, వికాస తరంగిణి సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి విఘాతం కలిగిస్తున్నారు



మాట్లాడుతున్న ముదుగంటి రవీందర్‌రెడ్డి

సారంగాపూర్: రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుంచి గ్రామపంచాయతీలకు వచ్చిన నిధులను వాడుకోవడం గ్రామాల అభివృద్ధికి విఘాతం కలిగించే చర్య అని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముదుగంటి రవీందర్‌రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు గురువారం బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నుంచి బీజేపీలో 50మంది చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు కంది రమేశ్, సబ్బ దేవరాజం, మమ్మడి శశి, సముద్రాల రాజశేఖర్, దూట నరేందర్, ఉయ్యాల స్వామి ఉన్నారు.

ఆలయానికి విరాళం



విరాళం అందజేస్తున్న లోక బాపురెడ్డి

కథలాపూర్: మండలంలోని భూషణరావుపేటలో రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి గురువారం రూ.1,01,016 విరాళంగా అందించారు. ఈ మేరకు గౌడ సంఘం సభ్యులకు విరాళం అందజేశారు. గౌడ సంఘం సభ్యులు బాపురెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆంజనేయస్వామి ఆలయానికి..



విరాళం అందజేస్తున్న రవీందర్‌రెడ్డి

రాయికల్: మండలంలోని సింగరావుపేటలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయస్వామి ఆలయాన్ని బీజేపీ నియోజకవర్గ నాయకులు ముదుగంటి రవీందర్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయాభివృద్ధి కోసం రూ.10,116 విరాళంగా అందజేశారు. సర్పంచ్ రాంచందర్‌రావు, ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల గంగాధర్, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి రాజేందర్, నాయకులు లక్ష్మణ్, రమేశ్, వేణు, గంగారాం, రాజు పాల్గొన్నారు.

ఏకాగ్రతతో చదవాలి

వెల్గటూర్: విద్యార్థులందరూ ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని, చదువుపై ఏకాగ్రత కేంద్రీకరిస్తే అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చని ధర్మపురికి చెందిన ఇంపాక్ట్ ట్రైనర్ రేణికుంట రమేశ్ అన్నారు. ఈ మేరకు ఎండపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఇంపాక్ట్ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేశ్ పలు అంశాలపై అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో ఫుడ్ ఫెస్టివల్

కోరుట్లటౌన్: మండలంలోని కల్లూర్ మోడల్ స్కూల్‌లో గురువారం ముందస్తుగా సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల పిండి వంటలకాలను ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ పూదరి నర్సయ్య, టీచర్లు రమేశ్, మహేశ్, ప్రవీణ్, అనిత, వెంకటేశ్వర్లు, శ్రీధర్, నరేశ్, షర్మిల, రాజుజాదవ్, కార్తీక్, జ్యోతి, మానస, మధు, భూమాసాహెబు, అనిత పాల్గొన్నారు.

నిరుపేదలకు నిత్యావసరాలు అందజేత

మల్లాపూర్: మండలంలోని సిరిపూర్ గ్రామంలో బాధిత కుటుంబానికి ఫ్రెండ్స్ వెల్ఫేర్ ట్రస్ట్ అండగా నిలిచింది. ట్రస్ట్ ఆధ్వర్యంలో సుర్గి శ్రీనివాస్ చేయూతనిస్తూ సిరిపూర్‌లో బొండ్ల ముత్తన్న గుండెపోటుతో మృతిచెందగా బాధిత కుటుంబానికి నెలకు సరిపడా బియ్యం, నిత్యావసరాలు అందజేశారు. మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి, నాయకులు తిరుపతిరెడ్డి, ట్రస్ట్ సభ్యులు రవితేజ, రాంప్రసాద్ పాల్గొన్నారు.

రోడ్లన్నీ గుంతలమయం..

- మరమ్మతు కోసం ప్రజల ఎదురుచూపులు
- సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో రోడ్ల పరిస్థితి దయనీయం



సారంగాపూర్-పోతారం-బట్టపల్లి గ్రామాల మధ్య రోడ్డు దుస్థితి

సారంగాపూర్: సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో తారురోడ్ల పరిస్థితి అధ్వానంగా మారింది. అనేక ఏళ్లుగా రోడ్లకు మరమ్మతు నిర్వహణ లేకపోవడంతో ఆయా గ్రామాల మధ్య రోడ్లపై ప్రయాణించే వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. తారురోడ్లపై కేజీవీల్స్‌తో నడవడంతో రోడ్లు అధ్వానంగా మారాయి. కొన్ని రోడ్లు గుంతలమయంగా ఉండగా, మరికొన్ని కంకర తేలి నడవడానికి ఇబ్బందికరంగా ఉన్నాయి. సారంగాపూర్ మండలంలో 18 గ్రామాలు, బీర్‌పూర్ మండలంలో 15 గ్రామాలు ఉన్నాయి. రెండు మండలాల్లో మొత్తం 121 కిలోమీటర్ల పొడవున రోడ్లు ఉన్నాయి. ఇందులో సారంగాపూర్ మండలంలో 62, బీర్‌పూర్ మండలంలో 59 కిలోమీటర్ల రోడ్లు విస్తరించి ఉన్నాయి.

సారంగాపూర్ మండలంలో..

➡ సారంగాపూర్-పోతారం-బట్టపల్లి గ్రామాల మధ్య 4 కిలోమీటర్ల (భీమన్న గుట్ట వెంట) రోడ్డు కంకర తేలి అధ్వానంగా మారింది.

➡ లక్ష్మీదేవిపల్లి-అర్పపల్లి గ్రామాల మధ్య రెండున్నర కిలోమీటర్ల తారురోడ్డు పూర్తిగా శిథిలావస్థకు చేరింది.

➡ లక్ష్మీదేవిపల్లి నుంచి రంగపేట వరకు 4 కిలోమీటర్ల రహదారి పూర్తిగా చెడిపోయింది.

➡ రంగపేట నుంచి మ్యాడారంతండా-రేచపల్లికి వెళ్లే రోడ్డు, పోతారం క్రాస్ రోడ్డు నుంచి రేచపల్లి వరకు 4.50 కిలోమీటర్ల రోడ్డు గుంతలమయంగా మారింది.

➡ రేచపల్లి జగన్నాథస్వామి ఆలయం నుంచి మ్యాడారంతండా వరకు రోడ్డు చెడిపోయింది.

➡ కోనాపూర్-పోచంపేట, లచ్చక్కపేట వరకు 3 కిలోమీటర్ల రోడ్డు పూర్తిగా పాడైంది.

పెంబట్ల-కోనాపూర్ గ్రామాల మధ్య రోడ్డు అధ్వానంగా మారింది.

బీర్‌పూర్ మండలంలో..

➡ బీర్‌పూర్ గ్రామంలోని శాంతిస్థూపం నుంచి తెలంగాణ తల్లి విగ్రహం వరకు 3 కిలోమీటర్ల రోడ్డు దయనీయంగా మారింది.

➡ కొల్వాయి-చిన్నకొల్వాయి రోడ్డు 4.02 కిలోమీటర్ల రోడ్డు ఐదేళ్ల కింద పనులు జరిగాయి. ప్రస్తుతం అధ్వానంగా మారింది.

➡ మంగేళ నుంచి కమ్మునూర్ వరకు 4 కిలోమీటర్ల రోడ్డు అధ్వానంగా ఉంది.

అధికారులు స్పందించాలి



రోడ్లపై బైక్‌పై వెళ్లాలంటే భయంగా ఉంది. ఎక్కడ గుంతలు ఉన్నాయో, ఎక్కడ కంకర తేలిందో తెలియడం లేదు. ప్రజలు అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్ల మరమ్మతుకు చర్యలు తీసుకోవాలి. – ఏలూరి రాజు, సారంగాపూర్

రోడ్ల పరిస్థితి దయనీయం



కమ్మునూర్-మంగేళ, బీర్‌పూర్ తెలంగాణ విగ్రహం నుంచి శాంతిస్థూపం వరకు రోడ్ల పరిస్థితి దయనీయంగా ఉంది. ఈ పనులను తక్షణమే ప్రారంభించాలి. ఈ రోడ్లపై కనీసం నడవడం కూడ కష్టంగా ఉంది. – మసర్తి రమేశ్, ఎంపీపీ, బీర్‌పూర్

ప్రతిపాదనలు పంపాం



రోడ్లు ఇబ్బందికరంగా మారిన మాట వాస్తవమే. రోడ్ల మరమ్మతుకు ఇప్పటికే ప్రతిపాదనలు పంపించాం. కొన్నిరోడ్లకు నిధులు మంజూరయ్యాయి. పనులు ప్రారంభించి వెంటనే పూర్తి చేసాం. – రాజశేఖర్, ఆర్‌అండ్‌బీ ఏఈ, సారంగాపూర్, బీర్‌పూర్

అటెన్షన్ ప్లీజ్



వడ్ల సెంటర్లలో క్రీడా ప్రాంగణాలు

సారంగాపూర్: గ్రామాల్లో ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు స్థల సేకరణ సమస్యగా మారింది. ప్రతీ గ్రామానికి ప్రభుత్వం గ్రామీణ క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే గ్రామాల్లో కంపోస్టు షెడ్లు, వైకుంఠధామాలకు స్థల సేకరణకు సర్పంచ్‌లు, అధికారులు నానా తిప్పలు పడ్డారు. ప్రస్తుతం క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడానికి స్థలం లేకపోవడంతో నర్సింహులపల్లె, అర్పపల్లి, సారంగాపూర్ గ్రామాల్లోని సెర్ప్ వరిధాన్యం సేకరణ కేంద్రాల్లో వీటి నిర్మాణాలు చేపట్టారు. ఈ విషయంలో రైతులు తాము రానున్న రోజుల్లో వరిధాన్యం పోసుకోవడానికి ఇబ్బంది పడతామని పేర్కొంటున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి పేరు: మల్లారెడ్డి, ఎంపీడీవో, బీర్‌పూర్, సారంగాపూర్
ఫోన్ నంబర్: 98491 94556

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల: ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు మెరుగైన వైద్యం అందించాలని, తరచూ ఆస్పత్రుల్లో పేషెంట్లు ఇబ్బందులకు గురవుతున్నారని, ఇలాంటివి జరగకుండా చూడాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు జిల్లా ఆస్పత్రిని ఆయన గురువారం సందర్శించారు. రోగులకు భరోసా కల్పిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని, ఇన్ఫెక్షన్లు సోకకుండా చూడాలని ఆదేశించారు. ఆర్ఎంవో చంద్రశేఖర్, శశికాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

రక్తదానం గొప్పది

రక్తదానం ఎంతో గొప్పదని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. నేషనల్ డే యూత్ సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో చైతన్య డిగ్రీ కళాశాలలో బ్లడ్ డొనేషన్ నిర్వహించారు. టౌన్ సీఐ కిశోర్, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

కులసంఘాల భవన నిర్మాణానికి ప్రాధాన్యం

జగిత్యాలరూరల్: నియోజకవర్గంలోని అన్ని కుల సంఘ భవన నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లక్ష్మీపూర్ గ్రామ ఇందిరమ్మకాలనీ సంఘసభ్యులు, సంగంపల్లి పెర్క సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. సత్తిరెడ్డి, మల్లయ్య, వినోద్, నర్సయ్య, లచ్చన్న పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

మేడిపెల్లి: మండలంలోని వెంకట్రావుపేట్, రంగాపూర్, కాచారం గ్రామానికి చెందిన ఏడుగురు లబ్ధిదారులకు రూ.4లక్షల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అందజేశారు. జెడ్పీ వైస్‌చైర్మన్ హరిచరణ్‌రావు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

కోరుట్ల: మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. ఈ మేరకు గురువారం కోరుట్ల మున్సిపల్ పరిధిలోని యెకీన్‌పూర్ గ్రామంలో ఉచిత కుట్టుమిషన్ శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించారు. ఎస్సీ కార్పొరేషన్ ఆర్థిక సాయంతో ఈ శిక్షణా కేంద్రం ఏర్పాటు చేశారు. అంతకముందు రూ.20లక్షల వ్యయంతో చేపట్టే డ్రైనేజీ పనులను ఆయన ప్రారంభించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ గడ్డమీది పవన్, కౌన్సిలర్ బద్ది సుజాత, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్, ఉచిత శిక్షణ ట్రైనర్ ఫాతిమా పాల్గొన్నారు.

దళితులు ఆర్థికంగా ఎదిగేందుకే దళితబంధు



ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

ఇబ్రహీంపట్నం: దళితులు ఆర్థికంగా ఎదిగేందుకు సీఎం కేసీఆర్ దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు అన్నారు. ఈ మేరకు గురువారం సాయంత్రం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో దళితబంధు పథకం ద్వారా లబ్ధి పొందిన గోక నర్సయ్య కోళ్లఫారం, యామపూర్ గ్రామంలో డీఎంఎఫ్‌టీ నిధులు రూ.3.60లక్షలతో నిర్మించిన మాదిగ సంఘ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితబంధు పథకం ద్వారా కార్లు, ట్రాక్టర్లు తీసుకోవద్దని, ఏదైనా వ్యాపారం చేసి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. కోరుట్ల నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కుల సంఘాలకు, మహిళా సంఘ భవనాలకు నిధులు మంజురు చేస్తున్నానని తెలిపారు. సీఎం కేసీఆర్‌కు కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి రూ.10కోట్లు మంజురు చేయాలని విన్నవించగా, నిధులు మంజురు చేస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ నిధులు రాగానే ప్రతి గ్రామం అభివృద్ధి పనులకు రూ.8లక్షలు కేటాయిస్తానన్నారు. ఎంపీడీవో ప్రభు, డిప్యూటీ తహసీల్దార్ పద్మ, వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, సర్పంచులు తలారి మనీష, నేరేళ్ల హేమలత, ఎంపీటీసీ బొరిగం వివేకవర్ధిని, నాయకులు కమటం రమేశ్, జాజాల జగన్‌రావు, నేరేళ్ల దేవేందర్, తలారి ఆనంద్, జేడి సుమన్ పాల్గొన్నారు.

ముందస్తు సంక్రాంతి సంబరాలు



జగిత్యాల: జ్యోతి స్కూల్‌లో..



కథలాపూర్: వేడుకల్లో విద్యార్థినులు



రాయికల్: హరిదాసు వేషధారణలో విద్యార్థులు



మల్యాల: వాగ్దేవీ పాఠశాలలో వేడుకలు

జగిత్యాల/రాయికల్/పెగడపల్లి/బుగ్గారం/కొడిమ్యాల/మల్లాపూర్/సారంగాపూర్/మేడిపెల్లి/కథలాపూర్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో ముందస్తు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గంగిరెద్దులు, హరిదాసు వేషధారణల్లో అలంకరించారు. బోగి మంటలు కాల్చారు. ముగ్గులు వేశారు.

కంటి వెలుగు విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల: ప్రజాప్రతినిధులు, అధికారుల కృషితో కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఆదేశించారు. ఈ మేరకు గురువారం శుభమస్తు కన్వెన్షన్ సెంటర్‌లో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం అమలు సమీక్ష సమావేశం జరిగింది. కంటి వెలుగు కోఆర్డినేటర్ జైపాల్‌రెడ్డి, కమిషనర్ నరేశ్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, డీఈ రాజేశ్వర్ పాల్గొన్నారు.

కొడిమ్యాల: కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ మేనేని స్వర్ణలత కోరారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో పద్మజరాణి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు, మల్యాల ఏఎంసీ చైర్మన్ నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పెగడపల్లి: మండల పరిషత్ కార్యాలయంలో కంటి వెలుగుపై అవగాహన సమావేశం జరిగింది. ఎంపీపీ శోభ, ఎంపీడీవో పుల్లయ్య, ఎంపీవో మహేందర్, వైద్యాధికారి నరేశ్ పాల్గొన్నారు.

జగిత్యాలరూరల్: మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీపీ రాజేంద్రప్రసాద్, మండల ప్రత్యేకాధికారి మిట్టపల్లి రమేశ్, ఎంపీడీవో రాజేశ్వరి, డాక్టర్ జైపాల్‌రెడ్డి, డాక్టర్ సుష్మ, ఎంపీవో రవిబాబు, సూపరింటెండెంట్ గంగాధర్ పాల్గొన్నారు.

రాయికల్: ఈనెల 18 నుంచి నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ లావుడ్య సంధ్యారాణి అన్నారు. గురువారం రాయికల్ మండల పరిషత్ కార్యాలయంలో కంటివెలుగు కార్యక్రమంపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సంతోష్‌కుమార్, వైస్ ఎంపీపీ మహేశ్వర్‌రావు, మెడికల్ ఆఫీసర్ ప్రవీణ్‌చంద్రపాల్గొన్నారు.

కథలాపూర్: ఎంపీపీ జవ్వాజి రేవతి, ఎంపీడీవో జనార్దన్, ఎంపీవో గంగాధర్, వైద్యాధికారులు సింధూజ, రచన పాల్గొన్నారు.

రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

మల్యాల: రైతులు వరితెగులు నివారణకు సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి చంద్రదీపక్ సూచించారు. గురువారం మండలంలోని మానాలలో మండల వ్యవసాయాధికారి చంద్రదీపక్, ఏఈవో మంజుల వరిపొలాలను పరిశీలించారు. మొగిపురుగు, ఆకు ముడుత పురుగు సోకినట్లు గుర్తించామన్నారు.

సామాజిక తనిఖీలో వెలుగుచూసిన అక్రమాలు



మాట్లాడుతున్న పీడీ లక్ష్మీనారాయణ

కొడిమ్యాల: మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదికలో అనేక అక్రమాలు వెలుగుచూశాయి. 2019 నుంచి 2022 మార్చి వరకు చేపట్టిన రూ.18.74కోట్ల నిధులపైన ఎంపీపీ స్వర్ణలత అధ్యక్షతన నిర్వహించిన ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదికలో పీడీ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ముఖ్యంగా తిర్మలాపూర్‌లో 2019లో చనిపోయిన నర్సయ్య అనే వ్యక్తికి, గంగారాం తండాలో మరో వ్యక్తికి 2020 వరకు పేమెంట్స్ చేసినట్లు గుర్తించారు. అలాగే అధికారుల సంతకాలు లేకుండా రూ.22లక్షల నిధులు డ్రా చేయడంతో పీడీ విచారణకు ఆదేశించారు. చనిపోయిన మొక్కల పెంపకం కోసం రూ.18వేలు డ్రా చేసినట్లు తనిఖీల్లో వెలుగుచూసింది. ప్రతీ గ్రామ పంచాయతీలో నాటిన మొక్కల వివరాలను పరిశీలించగా అగ్ని ప్రమాదంతో కాలిపోయాయని రిపోర్టులు ఇవ్వడంతో అధికారులు అవాక్కయ్యారు. మండలంలోని 24 గ్రామపంచాయతీల పరిధిలో చేపట్టిన పనుల్లో రూ.2,74,563 రికవరీకి అధికారులు ఆదేశించారు. చెయ్యని పనులకు బిల్లులు చెల్లించడంపై సిబ్బందిపై పీడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. జెడ్పీటీసీ ప్రశాంతి, డీపీఓ చిన్నయ్య, స్టేట్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ రాజేంద్రప్రసాద్, ఎస్ఆర్పీ రాఘవులు, ఎస్టీఎం దత్తు, ఎంపీడీవో పద్మజ, మల్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఎస్పీలో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న విజయ్‌కుమార్

పెగడపల్లి: బడుగు, బలహీనవర్గాల అభివృద్ధిని ఆకాంక్షించే ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నాయకత్వాన్ని ప్రజలు బలపరచాలని పార్టీ ధర్మపురి నియోజవర్గ ఇన్‌చార్జి నక్క విజయ్‌కుమార్ కోరారు. ఈ మేరకు గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లిలో బీఎస్పీ సమావేశం గురువారం జరిగింది. శ్రీరాములపల్లిలో సుమారు 200 మంది బీఎస్పీలో చేరారు. నాయకులు నాగరాజు, బాలచంద్రవర్మ, సురేందర్, నవీన్, అజయ్, రతీష, అరవింద్, విగ్నేష్, నరేశ్, రాజకుమార్, జాయి, ప్రేమ్‌కుమార్, వినోద్, రంజిత్, వర్ధన్, చిన్నబాబు, నాగరాజు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద ఆశయాలు ఆదర్శనీయం



జగిత్యాలటౌన్: జిల్లా గ్రంథాలయంలో..



జగిత్యాల:నివాళి అర్పిస్తున్న ఏబీవీపీ నాయకులు



రాయికల్: భూపతిపూర్‌లో..



మల్లాపూర్: రేగుంటలో..

జగిత్యాల/జగిత్యాలటౌన్/కథలాపూర్/ఇబ్రహీంపట్నం/జగిత్యాలరూరల్/రాయికల్/మేడిపెల్లి/కోరుట్లటౌన్/బుగ్గారం/కొడిమ్యాల/పెగడపల్లి/మల్లాపూర్/మల్యాల/సారంగాపూర్: భారతదేశ ఖ్యాతిని దశదిశలా వ్యాపింపజేసిన స్వామి వివేకానంద ఆశయాలు యువతకు ఆదర్శనీయమని ప్రముఖులు వ్యాఖ్యానించారు. జిల్లా యువజన క్రీడల శాఖ, పట్టణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీస్టేడియంలో గురువారం స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లోని గ్రామాల్లో వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



క్రీడాకారులతో సీఐ రాజశేఖర్‌రాజు



బహుమతి ప్రదానం చేస్తున్న ఎస్సై చిరంజీవి

కోరుట్ల: క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని కోరుట్ల సీఐ రాజశేఖర్‌రాజు అన్నారు. పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కీడాపోటీల విజేతలకు గురువారం బహుమతి ప్రదానం చేశారు. ఎస్సైలు సుధీర్‌రావు, రామచంద్రుడు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతి ప్రదానం

మల్యాల: మల్యాల సర్కిల్ పరిధిలోని మల్యాల, కొడిమ్యాల, పెగడపల్లి మండలాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్‌లో పోటీలు నిర్వహించారు. కాగా గురువారం స్థానిక గురుకుల పాఠశాలలో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.

కబడ్డీ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



విజేతలతో పోలీస్ అధికారులు

సారంగాపూర్: స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో పోలీసులు నిర్వహించిన వివిధ పోటీల్లో బీర్‌పూర్, సారంగాపూర్ మండల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. బీర్‌పూర్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు కబడ్డీలో బాలికలు, బాలుర విభాగాల్లో రెండు జట్లు వేర్వేరుగా మొదటి స్థానంలో నిలిచాయి. కోనాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బాలుర విభాగంలో ఖోఖోలో మొదటి స్థానంలో, బాలికల విభాగంలో రెండో స్థానంలో, వాలీబాల్‌లో ద్వితీయస్థానంలో నిలిచారు. సారంగాపూర్, బీర్‌పూర్ ఎస్సైలు మనోహర్‌రావు, ఎంఈవో భీమయ్య, అజయ్‌తో పాటు, హెచ్ఎం జానకి, లక్ష్మీనర్సయ్య విద్యార్థులను అభినందించారు.